# లెనిన్ నగర్‌లో మౌలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి: సీపీఐ

వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10: చింతల్ సర్కిల్ పరిధిలోని లెనిన్ నగర్‌లో విద్యుత్, రహదారి సమస్యలు రోజురోజుకు మరింత తీవ్రతరం అవుతున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఆందోళన వ్యక్తం చేశారు. చింతల్ సర్కిల్ రోడామేస్త్రి నగర్ డివిజన్‌లోని లెనిన్ నగర్ బ్లాక్ 16, 18 ప్రాంతాలను సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. బ్లాక్ 16, 18 ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు దూరంగా ఉండటం వల్ల సరైన విధంగా విద్యుత్ సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులను కోరినా ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని ఆవేదన



వ్యక్తం చేశారు. రహదారి పరిస్థితి దయనీయంగా మారిందని, గుంతల కారణంగా ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు గాయపడిన ఘటనలు కూడా ఉన్నాయని వివరించారు. ఈ విషయాన్ని కూడా ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ, లెనిన్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఐ నాయకులు సాయిలు, తోర్యా నాయక్, మూర్తి, మల్లారెడ్డి, సుమన్, దంజి, భాగ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం

వార్త ప్రతిక:-తొర్రూరు :వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని వెలికట్ట గ్రామ సర్పంచ్ బందు శ్రీనివాస్ తెలిపారు. బాలవికాస ఆధ్వర్యంలో మండలంలోని వెలికట్ట గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రంను శుక్రవారం సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్.మాట్లాడుతూ.సామాజిక బాధ్యతతో స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం. అభినంద˝నీయమన్నారు. వేసవి తాపం నుంచి ఉపశమనానికి చల్లటి నీళ్లు అందించేందుకు బాలవికాస చొరవ చూపడం ప్రశంసనీయమన్నారు. గ్రామానికి వచ్చే బాటసారుల దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రం ఏర్పాటు చేయడం.ఆహ్వానించదగిందన్నారు. మూడు మాసాల పాటు తాము బాటసారులకు చల్లటి మంచినీరు అందించేందుకు బాలవికాసకు తోడ్పాటు నందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కో ఆర్డినేటర్ ఎం. సరిత, గ్రామ కార్యదర్శి శ్రీలత, ఉప సర్పంచ్ అల్లంనేని అనిల్ రావు, వార్డు




సభ్యులు వీరమనేని రమేష్ రావు, కారోబార్ రమేష్, గ్రామస్తులు, బాలవికాస మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం సేవా ట్రస్ట్ స్థాపించి 8 సంవత్సరాలు పూర్తి



**- వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్**

వార్త ప్రతిక :-తొర్రూరు :తొర్రూరు మండలంలోని, వెంకటాపురం గ్రామంలో వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్ ఆధ్వర్యంలో వెంకటాపురం సేవా ట్రస్ట్ కు ప్రతినెల దాతలు అందిస్తున్న సహకారంతో వెంకటాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి పిల్లలకు, ఫ్రీ ప్రైమరీ స్కూల్ పిల్లలకు సన్న బియ్యం,చికెన్ మరి యు అరటి పండ్ల తోటి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భం గా కొండ యాకన్న గౌడ్ మాట్లాడుతూ వెంకటాపురం సేవా ట్రస్ట్ స్థాపించి 8 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగిం దని అదేవిధంగా గత ఎనిమిది సంవత్సరాలుగా గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. గ్రామంలోని దాత ˇల సహకారంతో వెంకటాపురం సేవా ట్రస్ట్ ద్వార ఇక ముందు కూడ మంచి కార్యక్రమాలు చేస్తానని, సేవా ట్రస్టు ద్వార మంచి కార్యక్రమాలు చేయడానికి ముందు కొచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యావాదములు తెలిపారు. ఈ కార్యక్రమములో దాస రోజు హృతిక్ శర్మ, రావుల సంధ్య, పాఠశాల.ప్ర పధానోపాధ్యాయులు హారిక, వెంకటేశ్వర్లు,అంగన్ వాడి టీచర్స్ మనోధర ,కవిత, భవ్య, సత్యమ్మ, జానకి, రామా, ఉప్పమ్మ ,పద్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- తొర్రూరు ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి**

వార్త ప్రతిక :-తొర్రూరు : ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు వ్యవసాయ మార్కెట్ లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం కొనుగోలు ప్రక్రియ తూకం విధానం రైతులకు అందుతున్న సౌకర్యాలు మద్దతు ధర అమలు వంటి అంశాలను నిరీక్షించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్నలు విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం మక్కలకు క్వింటాల్ కు రూ. 2400 మద్దతు ధర అందిస్తుందని,14 శాతం



తేమతో మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకువచ్చి వారం రోజుల్లో డబ్బులు పొందాలని కోరారు. కేంద్రానికి మొక్కజొన్నలు తీసుకువచ్చే రైతులు పంట సాగు ధ్రువీకరణ పత్రం,పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ లు వెంట తీసుకురావాలని సూచించారు. కేంద్రం నుంచి మద్దతు లేకపోయినప్పటికీ, రైతులకు సరసమైన ధరలు అందేలా చూస్తూ,రూ. 2,500 కోట్ల విలువైన మొక్కజొన్నను సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ నిరంతరం పనిచేస్తున్నారు. మార్కెట్ యార్డ్ లో పారదర్శకత వేగవంతమైన కొనుగోలు ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా మళ్లీ ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గుగులోత్ భట్టు నాయక్, డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకట చారి, సామ రామ్మూర్తి, విశ్వనాథ్, భాస్కర్ రెడ్డి,గోపాల్ నాయక్,భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల గోసను ప్రభుత్వం పట్టించుకోవాలి

వార్త ప్రతిక :-తొర్రూరు :విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న గోసను ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోవాలని డివిజన్ చైర్మన్ పసుపులేటి మధు డిమాండ్ చేశారు. తొర్రూర్ డివిజన్ కార్యాలయం ముందు ఆర్టిజన్ ,అన్ మ్యాన్డ్, ఎస్ పీఎం, స్పాట్ బిల్లర్లు,పీస్ రేట్ వర్కర్లు శుక్రవారం 3వ రోజు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు అవుతున్న విద్యుత్ కార్మిక సమస్యలు పట్టించుకోవడంలేదని,మాకు ఇచ్చిన హామీలు ఇవ్వాలని అన్నారు. టీవీఏఈ జేఏసీ నాయకులను తక్షణమే పిలిచి కార్మికుల సమస్య పరిష్కరించాలని,విద్యార్హతల ఆధారంగా ఉద్యోగులు కన్వర్షన్ చేయాలని,ఆర్టిజన్లకు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్,టీజీ ఎన్పీడీసీఎల్ , మరియు టీజీఎస్పీడీసీఎల్ లలో అన్ మ్యాన్డ్ వర్కర్లకు ఆర్టిజన్ల గా విలీనం చేయాలని,విద్యుత్ సంస్థలు 2016 కంటే ముందు ఉన్న అర్హతను బట్టి పనిచేస్తు ఇప్పటికీ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్న వారిని ఆర్టిజన్గా గుర్తించాలని,విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం చెల్లించాలని,2026 పి.ఆర్.సి వేతన సవరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు వివిధ యూనియన్ నాయకులు పాషా, బోజాలు, సైదులు, రవికుమార్, యుడిసి శ్రీనివాస్, జీవో టిఆర్ వి కె ఎస్ నుండి శ్రీనివాస్, శ్రీనివాస్, దయాకర్ లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నుండి




ప్రెసిడెంట్ సలీమ్,వెంకటస్వామి, జిల్లా కన్వీనర్ సతీష్,కన్వీనర్ శ్రీను, కో చైర్మన్ నాగరాజు, కో కన్వీనర్ రమేష్, సునీల్, ఉపేందర్,హరిప్రసాద్,క్రాంతి, చెందు, సంపత్, ఖాజాబీ, రాజు,ఆర్టిజన్స్,అన్మాన్డ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో గోడ పత్రికల ఆవిష్కరణ.సిపిఐ




కుందుర్పి వార్తాపత్రిక ప్రతినిధి :సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 10నుంచి 12వరకు చేపట్టే పాదయాత్ర గోడ పత్రికలను సిపిఐ నాయకులు స్థానిక రామస్వామి ఆలయం వద్ద శుక్రవారం ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈనెల 10 నుండి 12 వరకు రెండు రోజుల పాటు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు జాతీయ నాయకుల పాదయాత్ర జయప్రదం చేయండని సిపిఐ నాయకులు ఆపార్టీ కార్యకర్తలు,ప్రజలుకు పిలుపునిచ్చారు. శు క్రవారం జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి, పాత చట్టాన్ని యధాప్రకారం ముందుకు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ. సత్యసాయి జిల్లా ఉమ్మడి అనంతపురం జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావడం జరుగుతుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి కుందుర్పి మండల ప్రజలు, కార్యకర్తలు ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికిమనందరిపైన బాధ్యత వుందన్నారు. ఈ క్రమంలోనే బండ్లపల్లికి ఈ నెల 12న పెద్ద ఎత్తున తరలి రావాలని కుందుర్పి మండల సిపిఐ శాఖ తీర్మానం చేసినారు. . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ఎస్, హరిదాసులు, లక్ష్మణమూర్తి, పట్టణ కార్యదర్శి ,మధు, మండలి చెరువు, డైరెక్టర్,యల్, హనుమంత రాయుడు, విజయ్ కుమార్, శామ్యూల్, రఘు, అనిల్, మారుతి, నవీన్ ,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న బైరాగిగూడాలో జరిగే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి..

**- హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రిక విడుదల..**



వార్తాపత్రిక గండిపేట్: బండ్లగూడ జాగిర్ బైరాగిగూడలోని శివాంజనేయ స్వామి ఆలయంలో గురువారం సాయంత్రం 7 గంటలకు హిందూ సమ్మేళనానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బైరాగిగూడ, గంధంగూడ మరియు హైందవకోట ప్రాంతాల నుండి వచ్చిన స్థానిక ప్రజలు, ప్రముఖులు, యువకులు, సేవా కార్యకర్తలు మరియు హిందూ సమ్మేళన నిర్వాహక సభ్యులు పాల్గొన్నారు,రాబోయే హిందూ సమ్మేళనం 25-04-2026 (శనివారం) సాయంత్రం 5 గంటలకు కే.ఆర్.ఆర్ క్రికెట్ మైదానం పక్కన ఖాళీ స్థలంలోనిర్వహించబడనుంది. ఈ సమ్మేళనం ద్వారా హిందూ సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలు మరియు సామాజిక బాధ్యత పెంపొందించడమే లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచబడతాయని తెలిపారు. హైందవకోట బస్తీ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## ఏప్రిల్ 14వ తారీకున అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ములుగు జిల్లా కమిటీ ఎన్నికను విజయవంతం చేయండి

**- నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉమెన్ & చిల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ములుగు జిల్లా అధ్యక్షుడు గొంది లక్ష్మణమూర్తి**



ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :ఎన్ హెచ్ ఆర్ - డబ్ల్యూ & సి పి సి ఆధ్వర్యంలో మానవహక్కుల అవగాహన సదస్సు!జాతీయ మానహక్కులు - మహిళా మరియు శిశు సంరక్షణ ఆద్వర్యంలో ఈ నెల పద్నాలుగవ తేదీన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మరియు మానవ హక్కుల అవగాహన సదస్సు మేడారంలో ఘనంగా నిర్వించనున్నామని ఎన్ హెచ్ ఆర్ డబ్ల్యు సి పి సి ములుగు జిల్లా అధ్యక్షుడు గొంది లక్ష్మణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంస్థ జాతీయ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. అంతేకాక తెలంగాణాలోని వివిధ జిల్లాలనుండి సభ్యులు హాజరవుతారని తెలిపారు కావున జిల్లాలోని సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## పేద ప్రజల కన్నీళ్లు గోస ఆవేదన అర్థ నాదాలు కాంగ్రెస్ పార్టీకి శాపంగా మారుతోంది

**- ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ తండ గ్రామస్తులు ఎంతో ఆవేదన**



ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పేద ప్రజలకు శాపంగా మారాయనీ వారు చెప్పిన మాటలు విని దేవానాయక్‌ను కంట తడి పెట్టించాయని తెలంగాణ ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకున్నారు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఎదో వెలుగ బొడిచిందని కాదు అంటూనే తమ ఆవేదనను వ్యక్తం చేశారు పేద ప్రజలకు భూములు ఇవ్వాల్సిన ప్రభుత్వం పేదల ఇల్లు భూములు లాక్కొని వారికి నిలువ నీడ లేకుండా గోస పంచుకుంటున్నారు పేదల కన్నీళ్లు శాపాలు తగిలి నాశనమై పోయే రోజు తప్పకుండా వస్తుందని గ్రామస్తులు శపించారు అధికారం ఉన్నదని పేదలను గోసపెట్టుకోవడం సరికాదని తెలిపారు ఈ సందర్భంగా దేవానాయక్ మాట్లాడుతూ ఈ దేశంలో ఎంతోమంది పాలన చేశా రు జయలలిత లాంటి పాలకులు స్వంత మనిషి చేతిలో కుక్క చావు చచ్చారు వేల ఎకరాల భూములు బంగళాలు బంగారం వెండి ఆస్తులు అంతస్తులు అహంకారం అడుగంటి పోయింది పరుల పాలైన విషయం అందరికి తెలిసిందే అదే గతిని వీరు అనుభవిస్తారని దేవా నాయక్ జోస్యం తెలిపారు పేద ప్రజలపై చూపిస్తున్న వివక్ష కు గుణ పాఠం తప్పకుండా చూపెడుతారని ఆయన తెలిపారు

## సోదరుడి కొడుకు పెళ్లికి కేటీఆర్ ను ఆహ్వానించిన కస్తూరి నరేందర్ ముదిరాజ్



**వార్తాపత్రిక గండిపేట్ మణికొండ :**మున్సిపల్ మాజీ ఛైర్మన్ కస్తూరిన్ నరేందర్ ముదిరాజ్ మరియు 2023 ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కస్తూరి నరేందర్ ముదిరాజ్
తన సోదరుడు కొడుకు పెళ్లికి కేటీఆర్ కు ఆహ్వాన పత్రిక అందించారు ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు పటోళ్ల కార్తిక్ రెడ్డి ఉన్నారు.

## అధికారం లేకపోయినా అంకితభావం

**– అంజన్న సేవలకు మరో నిదర్శనం**

**– ఇంద్రానగర్‌లో త్రాగునీటి సమస్యకు అంజయ్య యాదవ్ తక్షణ పరిష్కారం**





**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్10:**జిల్లేడు చౌదరిగూడ మండలం ఇంద్రానగర్ గ్రామంలో తీవ్రంగా ఉన్న త్రాగునీటి సమస్యను గ్రామస్థులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దృష్టికి తీసుకురాగానే, హంగు ఆర్భాటాలకు దూరంగా ఉండే అంజన్న వెంటనే స్పందించారు. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని మరోసారి నిరూపిస్తూ, ఆలస్యం చేయకుండా గ్రామంలో రెండు మంచి నీటి బోర్లు వేయించారు. ప్రజల ఇబ్బందులను స్వయంగా గుర్తించి, తక్షణ చర్యలు తీసుకోవడం అంజన్న ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ చర్యతో ఇంద్రానగర్ ప్రజలకు త్రాగునీటి సమస్య నుంచి ఉపశమనం లభించగా, గ్రామస్థులు అంజన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హఫీజ్, సర్పంచ్ అక్రమ్, నాయకులు శేఖర్ ఉప్పరి శీను, రాములు, కాగే మల్లేష్, ఉప్పరి వెంకటేష్, బాబు, శివరాజ, అన్వర్, బలవంత్, పెద్ద నరసింహులు, భానుచందర్, రాజు, నరేష్, యాదగిరి గౌడ్, జబ్బార్, ప్రవీణ్, వెంకటేష్, ప్రశాంత్ నర్సింలు, కుమార్ గౌడ్, శ్రీకాంత్, మహమ్మద్ ఖాన్, హన్ను, అబ్దుల్, రాహుల్ కుర్షిత్, మహేష్, తాజుద్దీన్, మహమూద్ సద్దాం, నిస్సార్, ఉస్మాన్, పొట్లశివరాజు, రఫీ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19 న




**వార్త పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 10 :**తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న నిర్వహించడం జరుగుతుందని ఓ ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పాలమాకుల మోడల్ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఈనెల ఏప్రిల్ 19న 6 నుంచి 10 తరగతి వరకు విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డి రజిని కుమారి తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్స్ వశ్రీఖఅస్త్రుఖఋఎం.ఎస్త్రస్త్ర. స్త్రశీజ. ×అ అధికారిక వైబ్ సెట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. పరీక్షల సమయం 6 వ తరగతి కి ఉదయం 10 గంటలు 12 గంటల వరకు, 7 నుండి 10 తరగతులకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటలకు ఉంటుందని తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికులు ఇన్సూరెన్స్ కార్డు కలిగి ఉండాలి

**– సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి**




**వార్త పత్రిక , రాజేంద్రనగర్, ఏప్రిల్ 10 :** భవన నిర్మాణ కార్మికులు ఇన్సూరెన్స్ కార్డులు తప్పక కలిగి ఉండాలని సిఐటియు , (బీసీ డబ్ల్యూ ఎఫ్) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో శుక్రవారం భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి మాట్లాడుతూ ప్రతి కార్మికుడు ఇన్సూరెన్స్ కార్డును ఉపయోగించుకోవాలన్నారు వలస కార్మికుల కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కనుక ప్రతి కార్మికుడు తప్పనిసరిగా కార్డు కలిగి ఉండాలన్నారు. పెళ్లి ప్రసూతి కానుకగా 30,వేలు, సహజ మరణానికి 2 లక్షలు, అంగవైకల్యానికి 3 నుండి 4లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షలు వస్తాయి అని తెలిపారు. అలాగే ఇన్సూరెన్స్ కార్డును ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేయించుకోవాలని, కార్డు రెన్యువల్ లో ఉంటేనే ఈ బెనిఫిట్స్ పొందుతారని తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 58 సంవత్సరాల లోపు వయసు వాళ్ళు అందరూ ఇన్సూరెన్స్ కార్డు చేయించుకోవాలన్నారు. సిఐటియు నిరంతరం కార్మికుల కోసం పోరాటం చేసే సంఘం అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ డబ్ల్యూ బుద్వేల్ యూనియన్ ఉపాధ్యక్షులు రంగస్వామి, కాట్రావత్ కవిత, అంజి, శివ, వెంకటేష్, బంటు కృష్ణ, రాము, మదనమ్మ, తది తరులు పాల్గొన్నారు.

## ఉదయం ఈ రెండింటిలో దేన్నయినా అల్పాహారంగా చేసి తినండి.. ఎంతో మేలు జరుగుతుంది..



ఉదయం అల్పాహారం రోజంతా శక్తి, ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఇక భారతీయ ఇళ్లలో సాధారణంగా కనిపించే రెండు ప్రముఖ వంటకాలు థెప్లా (ఒక రకమైన చపాతీ), పరాతా. ఇవి రెండూ రుచికరమైనవే కాకుండా సులభంగా తయారు చేయవచ్చు. అయితే బరువు తగ్గాలని భావిస్తున్నప్పుడు వీటిలో ఏది మంచి ఎంపిక అన్నది తెలుసుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గాలనుకునే వారు దేనిని తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.పోషకాలు ఎలా ఉన్నాయి..
థెప్లా ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే, ఇది తక్కువ క్యాలరీలతో ఉండే అల్పాహారం. సాధారణంగా ఒక థెప్లాలో సుమారు 120 క్యాలరీలు మాత్రమే ఉంటాయి, అందువల్ల ఇది తేలికపాటి ఆహారంగా పరిగణించబడుతుంది. గోధుమ పిండితో తయారు చేయడం వల్ల నెమ్మదిగా జీర్ణమయ్యే కార్బోహైడ్రేట్లను అందించి ఉదయం ఆకలిని నియంత్రిస్తుంది. మెంతి ఆకులు కలిపి తయారు చేసే మేథీ థెప్లా జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయ పడుతుంది. ముఖ్యంగా, దీన్ని తక్కువ నూనెతో తయారు చేయవచ్చు కాబట్టి బరువు తగ్గాలనుకునేవారికి అనుకూలం. ప్రయాణాల్లో కూడా సులభంగా తీసుకెళ్లగలిగే ఈ వంటకం పరిమాణాన్ని నియంత్రించడం కూడా సులభం. మరోవైపు పరాతా కూడా సరైన విధంగా తయారు చేస్తే ఆరోగ్యకరమైన ఆహారంగా మారుతుంది. సాధారణ పరాతాలో సుమారు 70-80 క్యాలరీలు ఉన్నప్పటికీ, ఆలూ, పనీర్ లేదా ఎక్కువ నూనె వాడితే క్యాలరీలు పెరుగుతాయి. గోధుమ లేదా మల్టిగ్రెయిన్ పిండితో తయారు చేసే పరాతాలు ఎక్కువసేపు తృప్తిని ఇస్తాయి, మధ్యలో తినాలనే కోరికను తగ్గిస్తాయి. పనీర్, మూంగ్ దాల్, కూరగాయలు వంటి పదార్థాలు కలిపితే ప్రోటీన్ శాతం పెరిగి ఇంకా ఆరోగ్యకరంగా మారుతాయి. తక్కువ నూనెతో, సరైన పదార్థాలతో తయారు చేస్తే ఇది సమతుల్యమైన అల్పాహారం అవుతుంది.ఏది ఉత్తమం అంటే..అయితే బరువు తగ్గడంలో ఏది మంచిదన్న ప్రశ్నకు సమాధానం వ్యక్తిగత అవసరాలపై ఆధారపడి ఉంటుంది. తేలికగా, తక్కువ క్యాలరీలతో ఉండే ఆహారం కావాలంటే థెప్లా మెరుగైన ఎంపిక. కానీ ఎక్కువసేపు తృప్తినిచ్చే, శక్తినిచ్చే అల్పాహారం కావాలంటే పరాతాను కూడా ఆరోగ్యకరంగా తయారు చేసి తీసుకోవచ్చు. ఈ రెండింటినీ ఆరోగ్యకరంగా మార్చుకోవడానికి కొన్ని సూచనలు ఉన్నాయి. థెప్లా మృదువుగా ఉండేందుకు పిండిని బాగా ముద్ద చేసి కొంతసేపు ఉంచాలి, మెంతి లేదా సొరకాయ గుజ్జు కలిపితే రుచితో పాటు పోషక విలువలు పెరుగుతాయి. పరాతా చిట్లకుండా ఉండేందుకు పిండిని కొంతసేపు నానబెట్టి, సమంగా ఒత్తి వేడి తవాపై వండాలి. రెండింటికీ నూనె తక్కువగా వాడటం అత్యంత ముఖ్యం. థెప్లా, పరాతా రెండూ సరైన విధంగా తయారు చేస్తే ఆరోగ్యకరమైన అల్పాహారాలే. పరిమితంగా తీసుకోవడం, తక్కువ నూనె ఉపయోగించడం, పోషక విలువలు ఉన్న పదార్థాలను కలపడం ద్వారా బరువు తగ్గే ప్రయాణంలో ఇవి ఉపయోగకరంగా మారుతాయని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

## ఒకప్పుడు పూర్వీకులు తిన్న ఆహారాలు ఇవి.. ఇప్పుడు ఎందుకు సూపర్ ఫుడ్‌గా మారాయి.



శతాబ్దాలుగా ప్రాచీన ధాన్యాలు ప్రపంచంలోని అనేక నాగరికతలకు నిశ్శబ్ద ంగా పోషణ అందించాయి. మిల్లెట్లు కఠిన వాతావరణాల్లో కూడా ప్రజలను నిలబె ట్టాయి. పప్పుధాన్యాలు వ్యవసాయ ఆధారిత జీవనశైలికి శక్తినిచ్చాయి. సంప్రదాయ మొలకల విధానాలు సాధారణ ధాన్యాలను పోషక విలువలతో నిండిన ఆహారంగా మార్చాయి. ఇప్పుడు ఆశ్చర్యకరంగా ఈ పాతకాలపు ఆహారాలు మళ్లీ ప్రాచుర్యం పొందుతున్నాయి. నోస్టాల్జియా కోసం కాదు, ఆధునిక పోషకాహారంలో కీలక పాత్ర పోషించే పర్ఫార్మెన్స్ ఫుడ్ గా తిరిగి వస్తున్నాయి. ఇటీవల కాలంలో తినే అలవాట్లు భారీగా మారాయి. ఇప్పుడు ప్రజలు కేవలం ఆకలి తీర్చే ఆహారం కాకుండా, శక్తి, ఏకాగ్రత, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరిచే స్నాక్స్‌ను కోరుకుంటున్నారు. జొన్నలు, క్వినోవా, ఎర్రబియ్యం, శనగలు, పప్పుధాన్యాలు వంటి ప్రాచీన ధాన్యాలు సహజంగా ప్రోటీన్, ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లను సమృద్ధిగా అందిస్తాయి. ఇవి నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తాయి కాబట్టి అకస్మాత్తుగా చక్కెర పెరగకుండా రోజంతా స్థిరమైన శక్తిని అందిస్తాయి.మొలకలుగా మారితే మరిన్ని పోషకాలు..
రిఫైన్డ్ గ్రెయిన్స్‌తో తయారైన స్నాక్స్ ఎక్కువగా ఖాళీ క్యాలరీలను మాత్రమే అందిస్తే, ప్రాచీన ధాన్యాలు పోషక సాంద్రతను అందిస్తాయి. ఇవి పర్యావరణానికి కూడా మేలు చేసే పంటలు. తక్కువ వనరులతో పెరిగే వీటి వల్ల ప్రకృతికి కూడా నష్టం తక్కువ. అయితే ఈ ధాన్యాల అసలు శక్తి మొలకలు వేయించినప్పుడు బయటపడుతుంది. మొలకలు వేయించడం అనేది మనిషి ఉపయోగించిన పురాతన ఆహార తయారీ విధానాల్లో ఒకటి. ధాన్యాలు మొలకెత్తే సమయంలో ఎంజైములు చురుకుగా మారి సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లను సులభంగా జీర్ణమయ్యే రూపంలోకి మార్చుతాయి. ఈ ప్రక్రియ పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది, జీర్ణక్రియను సులభం చేస్తుంది. అలాగే ముందుగా నిశ్చేష్టంగా ఉన్న విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చురుకుగా మారతాయి.శక్తి అధికంగా అవసరం..
సరళంగా చెప్పాలంటే, మొలకల ద్వారా ధాన్యం ఒక సాధారణ పదార్థం నుంచి పోషక శక్తి కేంద్రంగా మారుతుంది. అందుకే భారతీయ వంటల్లో మొలకలు వేసిన పప్పులు, మధ్యప్రాచ్య దేశాల్లో ఫెర్మెంటెడ్ ధాన్యాలు వంటి సంప్రదాయ ఆహారాల్లో ఇవి ముఖ్యంగా కనిపిస్తాయి. ఇప్పటి వేగవంతమైన జీవనశైలిలో ప్రజలకు ఎక్కువ శక్తి అవసరం అవుతోంది. పని ఒత్తిడి, వ్యాయామం, ప్రయాణం వంటి అంశాలు శరీరాన్ని అలసటకు గురిచేస్తాయి. ఈ నేపథ్యంలో కొత్త తరహా పర్ఫార్మెన్స్ స్నాక్స్ మార్కెట్లోకి వస్తున్నాయి. మొలకలు వేసిన ధాన్యాలను ఆధునిక ఫుడ్ సైన్స్‌తో కలిపి తయారు చేస్తున్న ఈ స్నాక్స్ ప్రోటీన్, ఫైబర్‌ను అందిస్తూ ఎక్కువగా ఫ్రై చేయకుండా బేక్ చేసి ఆరోగ్యాన్ని కాపాడుతున్నాయి.
స్మార్ట్ స్నాక్స్ అందుబాటులోకి..మునుపటి కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచి లేకపోవడం అనే అభిప్రాయం ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. ప్రాచీన ధాన్యాలతో కొత్త రుచులు, టెక్స్చర్లు కలిపి తయారు చేస్తున్న స్నాక్స్ ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా రుచిలో కూడా మెప్పిస్తున్నాయి. క్రంచీ స్టిక్స్, పఫ్స్, గ్రెయిన్ బైట్స్ వంటి కొత్త రూపాల్లో ఇవి అందుబాటులోకి వస్తున్నాయి. ఇది కేవలం ఒక ఫుడ్ ట్రెండ్ మాత్రమే కాదు, జీవనశైలిలో మార్పు కూడా. ఇప్పుడు ప్రజలు స్మార్ట్ స్నాకింగ్ వైపు అడుగులు వేస్తున్నారు. అంటే రుచి, సౌలభ్యం, పోషక విలువలు ఉండే ఆహారాన్ని ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రాచీన ధాన్యాలు, మొలకల పదార్థాలు సంప్రదాయం, ఆధునికతను కలిపే వంతెనగా నిలుస్తున్నాయి. భవిష్యత్తు ఆహారం గతంలో ఉన్న జ్ఞానంలోనే వేర్లు కలిగి ఉందని చెప్పవచ్చు.

## గో రక్షణే మాధ్యేయం గోరక్షకులపై అక్రమ కేసులు ఆపాలి

**– శంషాబాద్ డిసిపి కి వినతి పత్రం అందజేసిన విశ్వహిందూ పరిషత్**




**వార్త పత్రిక, రాజేంద్రనగర్, ఏప్రిల్ 10 :** గో రక్షణే మా ధ్యేయం గోరక్షకులపై అక్రమ కేసులు ఆపాలని తెలంగాణ రాష్ట్ర గోరక్షకు విభాగం ప్రముఖ సుభాష్ చంద్ర విశ్వహిందూ పరిషత్-బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శంషాబాద్ డిసిపిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1977 గో హత్య నిషేధ చట్టాన్ని అత్యంత కఠినంగా అమలు చేయాలన్నారు .చెక్ పోస్టుల ఏర్పాటు: గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రధాన కూడళ్లలో తక్షణమే పోలీస్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు .అక్రమ కేసుల ఉపసంహరణ విషయంలో గో రక్షణలో భాగంగా ప్రాణాలకు తెగించి పని చేస్తున్న కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులను ఆపాలన్నారు. గోరక్షకులపై జరుగుతున్న దాడులను అరికట్టి, వారికి తగిన రక్షణ కల్పించాలని కోరడంజరిగిందన్నారు .గోమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంకితభావంగల ఉపాధ్యాయుడు రాయలు



**వార్త ప్రతిక :-తొర్రూరు :**అంకితభావంగల ఆదర్శ ఉపాధ్యాయుడు రాయలు అని తొర్రూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా దేవి అన్నారు.స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు తాళ్లూరి రాయలు ఇటీవల అకాలంగా మృతి చెందగా శుక్రవారం డివిజన్ కేంద్రంలో బాధిత కుటుంబాన్ని సహచర ఉపాధ్యాయులు పరామర్శి ంచారు.సతీమణి సరస్వతి,కుమారుడు శరత్ చంద్రను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.పేద బిడ్డల అభ్యున్నతికి పాటుపడిన అంకితభావం గల ఉపాధ్యాయుడు రాయలు అని, అనారోగ్య సమస్యలు వెంటాడుతున్న సెలవు పెట్టకుండా పాఠశాలకు హాజరయ్యేవాడని గుర్తు చేశారు. పేద బిడ్డల మోముల్లో విద్యా వెలుగులు ప్రసరింప చేయాలని కలలుగన్న ఆదర్శ ఉపాధ్యాయుడు రాయలు అని కొనియాడారు.మృతుడి కుటుంబానికి ఉపాధ్యాయ సమాజం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుంటుక యాకయ్య,దర్గా హుస్సేన్, విమలాదేవి, రేణుక, రోజా , మమత, పల్లవి, సిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడికొస్తే బహుమతిస్తాము




**వార్త ప్రతిక :-తొర్రూర్ :**మండలం గోపాలగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను పాఠశాలకు ఆకర్షించేందుకు శుక్రవారం వినూత్న కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ యనమాల సావిత్రి శ్రీనివాస్ ప్రారంభించారు. “బడికొస్తే బహుమతిస్తాము” అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి, ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, చిన్నారుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు నిరంతరం పాఠశాలకు హాజరైతే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ, విద్యార్థుల హాజరు శాతం పెరగడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, పిల్లలు చదువులో ముందుకు రావాలని ఆకాంక్షించారు. అనంతరం గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన విధ్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమలతరెడ్డి, నస్రీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదర్ షాకోట్ లో వాటర్ లైన్మెన్ల కొరత



**వార్తా పత్రిక గండిపేట్:** బండ్లగూడ జాకీర్ వాటర్ లైన్ మెన్ ని కలసి”బండ్లగూడ జాగిర్, హైదర్షాకోట్, బండ్లగూడ, కుష్మత్పూర్ ప్రాంతాలలో వాటర్ లైన్మెన్లు లేక”నీటి కొరత చాలా ఇబ్బందిగా ఉన్నది’కావున వెంబడే వాటర్ లైన్మెన్లను నియమించుకొని వాటర్ సమస్య రాకుండా చూసుకోవాలని వాటర్ లైన్మెన్ ని వాటర్ సమస్యపై మాట్లాడి పై అధికారులకు సమస్య తెలియజేయాల్సిందిగా చెప్పారు’ఈ కార్యక్రమంలో పూలపల్లి కృష్ణారెడ్డి, కట్ట విష్ణు ఉన్నారు.

